క్లుప్తంగా

అంజన్నకు పూజలు

దేవరకద్ర: బీజేపీ అభ్యర్థి కొండ ప్రశాంత్‌రెడ్డి శనివారం చిన్నరాజమూర్ అంజన్నకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. దేవరకద్రకు చెందిన వారికి అవకాశం వచ్చిందని గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా ఇంటింటికి తిరిగారు.

అధ్యక్షుడిగా రాఘవేందర్

నవాబుపేట: భజన మండలి కళాకారుల సంఘం మండల అధ్యక్షుడిగా దయాపంతులపల్లికి చెందిన రాఘవేందర్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో షాద్‌నగర్ అధ్యక్షుడు కన్న మాస్టర్ ఆధ్వర్యంలో శ్రీవాణీ భజన మండలి కళాకారుల సంఘం నిర్వహించారు. ప్రధానకార్యదర్శిగా కొల్లూర్ శివకుమార్, కోశాధికారిగా తిమ్మయ్యపల్లి కేశవులు ఎన్నికయ్యారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ గోపాల్‌గౌడ్, ముడా డైరెక్టర్ చెన్నయ్య, నర్సింహులు, వెంకటేశ్వరప్ప, వేణునాథం, పండారినాథ్, నర్సింహులు, స్వామి పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆర్థికసాయం



బాలానగర్: మండల కేంద్రంలోని దర్గావద్ద గ్యార్మీ ఉత్సవాలను నిర్వహించడానికి బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్ రూ. 10వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో గోపీనాయక్, రవీందర్ నాయక్‌లతో పాటు మౌలీసాబ్, అక్తర్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు తగవు

హన్వాడ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై సురేందర్ రెడ్డి ఆరోపణలు తగవని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఎంపీపీ బాల్‌రాజు, మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు కొండలక్ష్మయ్య యెన్నం నామినేషన్ సమయంలో సురేందర్‌రెడ్డి చేసిన వాఖ్యలపై శనివారం విలేకరులతో మాట్లాడారు. నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్‌కు, ఇక్కడ కాంగ్రెస్ మద్దతు ఇవ్వడమేంటని తప్పుపట్టారు. వ్యక్తిగత కక్షలు తగవన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

మహమ్మదాబాద్/గండీడ్: కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలను ప్రజలు నమ్మరని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వెన్నాచేడ్, రెడ్డిపల్లి, మహమ్మదాబాద్, నంచర్ల తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎమ్మెల్యే మహేశ్ రెడ్డిని గెలిపించాలన్నారు. అధ్యక్షుడు పెంట్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: మాచన్‌పల్లిలో కోటకదిర సింగిల్‌విండో చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు శివకుమార్, నాయకులు ప్రచారం చేశారు.

లారీలో పత్తి నింపుతుండగా ప్రమాదం

- చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మిడ్జిల్: చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు ఘటన సంబంధించిన వివరాలు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని చిల్వేర్‌కు చెందిన శేఖర్ (40) ఈనెల 4న కంచన్‌పల్లిలో పత్తిని లారీలో నింపుతుండగా, ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్రగాయాలయ్యాయి. అతడిని హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అతడి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తిమృతి

దేవరకద్ర రూరల్: రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం కోటూర్‌లో చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ అక్బర్ కథనం మేరకు.. గ్రామ సమీపంలోని రైల్వే పట్టాల దగ్గర ఒక వ్యక్తి మృతి చెంది పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. మృతునికి సంబంధించిన ఆధారాలు లభించలేదని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రకృతిని కాపాడుకోవాలి



మాగనూర్: ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ ప్రతిభ విద్యానికేతన్ ముందస్తుగా దీపావళి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి.. దుందువా



చిన్నారులకు గోగునార కట్టలతో దిష్టితీస్తున్న పెద్దలు (ఫైల్)

- గోగునారకట్టతో చిన్నారులకు దిష్టితీసే వేడుక
- పితృదేవతల కోసం ఉల్కాదానం
- గ్రామాల్లో ప్రత్యేక సంప్రదాయాలు

జడ్చర్ల టౌన్: నరకచతుర్దశి పురస్కరించుకుని ఆదివారం దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకోనున్నారు. వేడుకల్లో భాగంగా గౌరి నోములు, వ్రతాలు ఆచరించేందుకు ప్రజలు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లాని పలు గ్రామాల్లో దీపావళిని పురస్కరించుకుని ప్రత్యేక సంప్రదాయాలను ప్రజలు అనుసరిస్తున్నారు.

గోగునార కట్టలతో చిన్నారులకు దిష్టితీయటం

నరకచతుర్దశి పురస్కరించుకుని గ్రామాల్లో ప్రత్యేకంగా గోగునారతో చేసిన కట్టలతో చిన్నారులకు దిష్టితీస్తారు. ఈ వేడుకను స్థానికంగా దుందువాగా వ్యవహరిస్తుంటారు. పొలాల్లో ఉన్న జీనుగ, పుంటికూర (గోగునార) కట్టెలు తీసుకువచ్చి వాటిని ఇలా కట్టలా తయారు చేసి చిన్న చిన్న గుడ్డ ముక్కలు కట్టి వెలిగించి దిష్టితీసే వేడుక గ్రామాల్లో సంప్రదాయంగా వస్తోంది. వేడుక నిర్వహించే సమయంలో దివ్వి దివ్వి దీపావళి అంటూ పాటలు పాడుతారు.

ఉల్కాదానం

గోగునారతో దిష్టి తీశాక పిల్లలు దక్షిణ దిశగా నిలబడి దీపం వెలిగించటం చేస్తారు. దీన్ని ఉల్కాదానంగా పిలుచుకుంటారు. దక్షిణ దిక్కుగా దీపం వెలిగించటం వల్ల పితృదేవతలకు స్వర్గానికి వెళ్లేందుకు దారి చూపినట్లవుతుందని ప్రజలు భావిస్తుంటారు. దీపం వెలిగించాక పిల్లలు కాళ్లు కడుక్కుని ఇంట్లోకి వచ్చి పూజాగృహంలో నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి దీపలక్ష్మికి నమస్కారం చేస్తారు. అనంతరం స్వీట్లు తిని పండగను ఆనందోత్సాహలతో ప్రారంభించుకుంటారు.

అనిరుధ్ రెడ్డి ప్రచారం



బాలానగర్/నవాబుపేట: : హేమాజీపూర్, పెద్దరేవల్లి గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ స్వలాభం కోసమే పనిచేసిందని అన్నారు. మోతీఘణాపూర్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, మేడిగడ్డ తండా నాయకులు పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, మాజీ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి పాల్గొన్నారు. నవాబుపేట మండలకేంద్రంలోని ఓ టీ స్టాల్‌లో చాయ్ అందిస్తూ అనిరుధ్‌రెడ్డి సోదరుడు దుశ్యంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

మాయమాటలకు బలికావద్దు



నవాబుపేట: కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు బలికావద్దని ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. శనివారం పోమాల్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగిరెడ్డి, పోమాల్ ఎంపీటీసీ ఊర్మిలదేవి తదితరులు ఉన్నారు.

విప్లవం రాబోతుంది

స్టేషన్ మహబూబ్‌నగర్: నియోజకవర్గంలో నిశబ్దంగా విప్లవం రాబోతుందని, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి గెలుస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు ఎం.సురేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల నుంచి పాలమూరు ప్రజల్లో అభద్రతాభావం నెలకొందన్నారు. ఎన్పీ వెంకటేశ్, లక్ష్మణ్‌యాదవ్, వెంకటయ్య, ఫకీర్ అహ్మద్ పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే కులగణన

స్టేషన్ మహబూబ్‌నగర్: అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కులగణన చేపట్టి దాని ప్రకారం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు ఫయాజ్ కేసీఆర్ మైనార్టీలను మోసం చేసినట్లు తెలిపారు. మైనార్టీ డిక్లరేషన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఎన్పీ వెంకటేశ్, చంద్రకుమార్‌గౌడ్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

యెన్నం జిల్లా కేంద్రంలోని రైతు బజార్, మార్కెట్, క్లాక్‌టవర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. సిరాజ్‌ఖాద్రీ, సాయిబాబా, రాములుయాదవ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి

సాక్షినెట్‌వర్క్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు ఈసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చి పార్టీ అభ్యర్థులను గెలిపించించాలని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. వర్నె, ముత్యాలంపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను పార్టీలో చేర్చుకున్నారు. అరవింద్‌కుమార్‌రెడ్డి, శ్రీహరి, నాగిరెడ్డి, బంగారయ్య, సయ్యద్‌షఫి, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, విజయకుమార్ శెట్టి తదితరులు ఉన్నారు. అప్పంపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

అభివృద్ధి చేశా.. ఆదరించండి



బండ్లపై అభివాదం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ పద్మ

మహబూబ్‌నగర్ రూరల్/జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్)/మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: బీఆర్ఎస్ పాలనలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మూడోసారి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఓటర్లను కోరారు. శనివారం లాల్యానాయక్ తండా, జైనల్లీపూర్ పర్యటించారు. సీఎం కేసీఆర్ పాలనలో తండాలకు మహర్దశ వచ్చిందన్నారు. అనేక సమస్యలు పరిష్కరించామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని ఆ పార్టీ అభ్యర్థి వచ్చినప్పుడు ప్రశ్నించాలని సూచించారు. జైనల్లీపూర్‌లో మంగళహారతులతో స్వాగతం పలికారు.

నియోజకవర్గంలోని ప్రజలందరినీ తన కుటుంబ సభ్యుల్లా భావిస్తానని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడారు. కుల మతాలకతీతంగా ప్రజాసేవ చేస్తున్నట్లు వివరించారు. సయ్యద్ ఇబ్రహీంకు కతజ్ఞతలు తెలిపారు. యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. అమెరికన్ కంపెనీల ద్వారా స్థానిక ఐటీ టవర్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బండ్లగేరికి చెందిన బీజేవైఎం నాయకులు, 25వవార్డు టీడీపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.

సీడీ ఆవిష్కరణ

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై తయారు చేసి పాటల సీడీని స్థానిక కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. బండమీదిపల్లికి చెందిన శివకుమార్‌యాదవ్, చెన్నయ్య ఈ రచించి పాటలు పాడారు.

మంత్రికి అండగా నిలుస్తామని జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రకటించింది. శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రిని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ కె.అనిత,ఎ సర్పంచ్‌లు లాలమ్మ, విజయశాంతి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, గౌరవ న్యాయ సలహాదారు బెక్కం జనార్దన్, రామచందర్‌జీ, మైనార్టీ నేతలు షబ్బీర్, ఇబ్రహీం, సమద్ ఖాన్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమమే తమ ధ్యేయమని మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి స్థానిక 28, 29, 32వ వార్డుల పరిధిలోని బండ్లగేరి, కురిహినిశెట్టికాలనీ, కుమ్మడివాడి, మదీనామసీదు, మక్కామసీదు, టీడీగుట్ట తదితర ప్రాంతాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమామ్, మౌజం లకు గౌరవ వేతనాలు అందిస్తున్నామన్నారు. దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో షాదీ ముబారక్ వంటి పథకం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా గౌరైకాపరుల సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, కౌన్సిలర్లు ఎస్.పద్మ, మహబూబ్ అలీ, సాదత్ ఉల్లా, కో-ఆప్షన్ సభ్యుడు రామలింగం, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు హాది, వక్ఫ్ కాంప్లెక్స్ కార్యదర్శి జాకీర్, రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్షుడు రమేష్, బీఆర్ఎస్ నాయకులు పాపాల్గొన్నారు. బండ్లగేరిలో మంత్రికి మహిళలు బోనాలతో ఘనస్వాగతం పలికారు.

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాం



ఇంటింటి ప్రచారంతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

దామరగిద్ద: బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్. రాజేందర్‌రెడ్డి శనివారం మండలంలోని కాన్‌కుర్తిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ మేరకు.. ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరిగి మహిళలు, రైతులు, చేనేత కార్మికులు అన్నివర్గాల ప్రజలను కలిసి కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేపట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మండలంలోని ఆయాగ్రామాల కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు.. పార్టీ కండువాతో వారిని సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు.

అక్రమాలకు కేరాఫ్ బీఆర్ఎస్

హన్వాడ: అవినీతి.. అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని బీజేపీ అభ్యర్థి మిథున్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మునిమోక్షం, మాధారం, అమ్మాపూర్, నాగంబాయితాండ, యారోనిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి డబుల్‌ఇంజిన్ సర్కార్‌తోనే సాధ్యమన్నారు. జిల్లా కార్యదర్శి కొండాబుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత స్వామినారాయణ గురుకుల్



ట్రోఫీ అందుకుంటున్న విజేతలు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ మైదానంలో జరుగుతున్న 2వ జలజం సత్యనారాయణ క్రికెట్ టోర్నీ శనివారం ముగిసింది. విజేతగా శ్రీస్వామినారాయణ గురుకుల్ జట్టు, రన్నరప్‌గా లిటిల్ స్కాలర్స్, మూడోస్థానంలో గెలాక్సీ పాఠశాల జట్లు నిలిచాయి. ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లిటిల్ స్కాలర్స్ నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లకు 60 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన శ్రీస్వామినారాయణ గురుకుల 8.5 ఓవర్లలో 4 వికెట్లకు 63 పరుగులు చేసింది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఫాతిమా విద్యాలయం 6 ఓవర్లలో 7 వికెట్లకు 38 పరుగులు చేయగా. అనంతరం బ్యాటింగ్ చేసిన గెలాక్సీ 4.1 ఓవర్లలో 3 వికెట్లకు 39 పరుగులు చేసింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా సాయిరాం (లిటిల్ స్కాలర్స్ స్కూల్), బెస్ట్ బౌలర్‌గా ఉమర్ (ఫాతిమా విద్యాలయం), బ్యాట్స్‌మెన్‌గా చరణ్‌తేజ్ (శ్రీస్వామినారాయణ గురుకుల్), కీపర్‌గా హసన్ మిర్జా (లిటిల్ స్కాలర్స్) మెమెంటోలు అందుకున్నారు. జట్లకు ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్ తదితరులు ట్రోఫీలు అందజేశారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎండీసీఏ లీగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎండీసీఏ ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్, కోచ్ గోపాలకృష్ణ, వైశేషిరాయ్, విదూషీరాయ్, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, పీఈటీలు వినోద్‌కుమార్, అరుణ్‌కుమార్, బాలు, నాసర్, సోహైల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా స్తంభాలు



అడ్డాకుల: మూసాపేట మండలం చక్రాపూర్ గ్రామానికి వెళ్లే దారి పక్కన ప్రధాన విద్యుత్ లైన్‌కు సంబంధించిన స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. రెండు, మూడు చోట్ల స్తంభాలు ఒక వైపు ఒరిగి కిందపడేలా కనిపిస్తున్నాయి. బీటీరోడ్డు పక్కనే ప్రమాదకరంగా మారిన స్తంభాలను సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రమాదం సంభవించక ముందే ప్రమాదకరంగా మారిన స్తంభాలను సరి చేయాలని కోరుతున్నారు.

ఘనంగా అబుల్‌కలాం ఆజాద్ జయంతి



నారాయణపేట రూరల్: స్వాతంత్ర్య సమరయోదులు, దేశ ప్రథమ విద్యాశాఖా మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతిని శనివారం పట్టణంలోని మైనార్టీ గురుకుల, మాడ్రన్ స్కూల్, శ్రీహంస వాహిని ఉన్నత పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి ఆజాద్ ఆశయసాధను కృషిచేయాలని పిలుపునిచ్చారు. చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్‌ఖాన్, ఖదీర్, రాజేష్ కుమార్, టీచర్లు కాసీం హుస్సేన్, శివకుమార్, ఫయాజుద్దీన్, జహంగీర్, శివశంకర్, హరీష్, మునీర్, సంతోష్, సుజాత, తిరుపతి, నర్సింహులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

జడ్చర్ల: మండలంలో ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది. శనివారం రాత్రి మండల పరిధిలోని కిష్టారం గ్రామంతో పాటు బాదేపల్లి పట్టణంలోని నిమ్మబాయిగడ్డ ప్రాంతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పరస్పర తోపులాటలు చోటు చేసుకుని ఉద్రిక్తతకు దారితీశాయి. కిష్టారంలో బీఆర్ఎస్ ప్రచార రథాన్ని కాంగ్రెస్ వర్గీయులు అడ్డుకుని వెనక్కి పంపారు. ఈక్రమంలో ఇరు పార్టీల మధ్య పరస్పర తోపులాట చోటుచేసుకుంది. అదేవిధంగా నిమ్మబాయిగడ్డ ప్రాంతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆయా ప్రాంతాలకు చేరుకుని విచారించి చర్యలకు పూనుకొన్నారు. ఘటనలపై పూర్తిగా విచారిస్తామని, బాధితుల ఫిర్యాదుల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా సీఐ రమేశ్‌బాబు వివరించారు.

వాగ్దానాలు నమ్మరు

మహమ్మదాబాద్: బీఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలు ఎవరూ నమ్మవద్దని కాంగ్రెస్ ఎంపీటీసీ చెన్నయ్య, మాజీ సర్పంచ్ సుహాసిని రాంలాల్ తెలిపారు. శనివారం మహమ్మదాబాద్ తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు విష్ణురెడ్డి, పత్తిగోపాల్, కేశవులు, రహీం తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు తరలిన నాయకులు



మిడ్జిల్ నుంచి వెళ్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు మిడ్జిల్ మండలం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. సురేష్, గణేష్, మహేష్, వెంకట్, కృష్ణ, రాములు, అంజి, తదితరులు ఉన్నారు.

జిల్లా కేంద్రం నుంచి తరలివెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు కంతి ఖాదరయ్య, బోయపల్లి ఆంజనేయులు, శ్రీరాములు తదితరులు ఉన్నారు.



జిల్లాకేంద్రం నుంచి..

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జనార్దన్ రెడ్డి

నారాయణపేట రూరల్: విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు ప్రతి ఒక్కరూ క్రీడలకు సమయం కేటాయించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యాద్గీర్ జనార్దన్‌రెడ్డి అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా పట్టణంలోని మినీస్టేడియం గ్రౌండ్‌లో జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ స్థాయి పాఠశాల, కళాశాల క్రికెట్ పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడుతూ.. మనిషి జీవితంలో వ్యాయామానికి మించిన మెడిసిన్ లేదన్నారు. ఆటలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రీడా కోటలో సైతం ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత చదువుకు సీట్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం లాంఛనంగా మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, నిర్వాహకులు చిన్న పాల్గొన్నారు.



సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com